కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
మంగళవారం 01 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఎంపీ వద్దిరాజును సన్మానించిన జర్నలిస్టులు



2

# ఘనంగా పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల తృతీయ వార్షికోత్సవం

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రిటైర్డ్ పద్మశాలి ఉద్యోగుల విభాగం వారి తృతీయ వార్షికోత్సవం శ్రీ దుస్స సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది. మహిళలచే జ్యోతి ప్రజ్వలన చేసి మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శరత్ మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కళ్ళ పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ వేముల రాజకుమార్ మోకాళ్ళ నొప్పులు , కండరాల సమస్యలు నివారణ గురించి చక్కగా వివరించారు. అనంతరం ఏకపాత్రాభినయ నాటిక, బద్ధకస్తుల భారతం పై చిన్న నాటికను ప్రదర్శించారు. రిటైర్ అయిన ఉద్యోగులను సన్మానించారు. ఇటీవలే మరణించిన నిరుపేద పద్మశాలి 2 కుటుంబాలకు (6000 ం 6000) చొప్పున 12000 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత పద్మశాలి సంఘం కార్యదర్శి బొమ్మ రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు జెల్లా లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



అతిథులు మాట్లాడుతూ కుల బాంధవులందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ రిటైర్డ్ ఉద్యోగ విభాగం వారు జిల్లా సంఘానికి అనుబంధంగా ఉంటూ ప్రతి కార్యక్రమానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటూ అభినందించినారు. ఈ కార్యక్రమానిలో జిల్లా రిటైర్డ్ ఉద్యోగ విభాగం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కొండలరావు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్, బండారు శ్రీనివాసరావు, యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్, చందా వీరభద్రం, మహిళా విభాగ అధ్యక్షులు గడ్డం సునీత, కె.గోపాలరావు, ఎం.సీతారామయ్య, వై.గురులింగం, కె.నాగేశ్వరరావు, పి.సత్యనారాయణ, అశోక్, గుడ్ల శీను, పెంటి వెంకటేశ్వర్లు, నవీన్, కూరపాటి సతీష్, శ్రీను పాల్గొన్నారు.

## పేదలకు కేంద్రం భరోసా

- రేషన్ బియ్యానికి రూ.10 మాత్రమే రాష్ట్ర ఖర్చు
- భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు పేదలకు కేంద్రం భరోసా
- రేషన్ బియ్యానికి రూ.10 మాత్రమే రాష్ట్ర ఖర్చు
- భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

5



## చెర్వు బజార్ మదర్సాలో ఘనంగా ఈదుల్ ఫిత్ర్



3



## మామిడిపండ్ల మేళాను ప్రారంభించిన మేయర్ నీరజ

5

## ఎంపీ వద్దిరాజును సన్మానించిన జర్నలిస్టులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను పలువురు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల రైల్వే పాసుల రాయితీని పునరుద్ధరించాల్సిన అవసరం గురించి ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో మార్చి 27వతేదీన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైలు ప్రయాణం సందర్భంగా టికెట్ మొత్తంలో 50% రాయితీ ఇవ్వాల్సిన అవసరాన్ని పెద్దల సభ రాజ్యసభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ వద్దిరాజు వివరించడం జరిగింది. ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేయడం విదితమే. జర్నలిస్టులు విధి నిర్వహణలో భాగంగా రైళ్లలో ప్రయాణించేటప్పుడు ఆర్థిక భారం పడకుండా గతంలో మాదిరిగా 50%రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకతను పార్లమెంట్ ద్వారా ప్రభుత్వానికి వివరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు జర్నలిస్టులు ఎంపీ వద్దిరాజును ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు

- జర్నలిస్టుల రైల్వే పాస్ అంశాన్ని పార్లమెంట్లో లేవనెత్తిన ఎంపీ
- ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కమిటీ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50% రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సోమవారం ఖమ్మంలో పలువురు ప్రముఖుల నివాసాలను సందర్శించి శుభాకాంక్షలు చెప్పారు. ఎంపీ రవిచంద్ర ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్ ఇంటికి వెళ్లి ఆయన్ను, బంధుమిత్రులను ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పి షీర్ కుర్మా స్వీకరించారు. అలాగే, ఎంపీ వద్దిరాజు సన్నిహిత మిత్రులు అసద్,ఖమ్మం నగర పాలక సంస్థలో బీఆర్ఎస్ పక్ష నాయకుడు మక్బూల్,కార్పోరేటర్ శౌఖత్ అలీ,మాజీ కార్పోరేటర్ నజీమొద్దీన్, రసూల్,తన వద్ద పనిచేసే ఇస్మాయిల్ తదితరుల నివాసాలను సందర్శించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు,షీర్ కుర్మా స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు,శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, అనుచరులు రాపర్తి రాజా,సుంకర చిరంజీవి,నానబాల హరీష్, బోయిన కార్తీక్,భానుప్రతాప్,గుమ్మడెల్లి హరీష్, అరుణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు కూరాకులకు ఎంపీ వద్దిరాజు పరామర్శ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరిన డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం- యాదమ్మ దంపతులను పరామర్శించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం ఖమ్మం పర్యటనకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగభూషణంతో పాటు ఆయన సతీమణి యాదమ్మ ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరినట్లు తెలిసింది. ఎంపీ వద్దిరాజు వెంటనే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రంలతో కలిసి పెవిలియన్ మైదానం సమీపాన ఉన్న శ్రీభవ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగభూషణం-యాదమ్మల వద్దకు వెళ్లి పరామర్శించి, వారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీ రవిచంద్ర నాగభూషణం- యాదమ్మల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, వారికి మరింత మెరుగైన చికిత్స అందించాల్సిందిగా వైద్యులను కోరారు.

## ఎంపీ వద్దిరాజు వీరాభిమాని అరుణ్ కొత్త ఆటో ప్రారంభోత్సవం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వీరాభిమాని అరుణ్ నాయక్ నూతన వాహనాన్ని కొనుగోలు చేశారు. అరుణ్ కోరిక మేరకు ఎంపీ రవిచంద్ర ఖమ్మం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయం ముందు సోమవారం ఉదయం కొబ్బరికాయ కొట్టి ఆ వాహనాన్ని (ఆటోను) ప్రారంభించి,అందులో కొద్ది దూరం ప్రయాణించారు.

## నవ దంపతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మిలు మెంతుల అశ్వినీ-సంతోష్ దంపతులకు తమ ఆశీస్సులు అందజేశారు. ఎంపీ రవిచంద్ర చెల్లెలు-బావ సంగిశెట్టి పద్మ-రాంమూర్తిల కూతురు అశ్వినీ శ్రీమంతం వేడుక సోమవారం మధ్యాహ్నం ఖమ్మం బైపాస్ రోడ్డులోని ఉషా హరి కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు వద్దిరాజు రవిచంద్ర తన సతీమణి విజయలక్ష్మీ,చిన్నమ్మ కమలమ్మ, తమ్ముడు-మరదలు వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, వదినె వద్దిరాజు ఇందిర,అన్న కుమారుడు వద్దిరాజు నాగరాజు,చెల్లెలు-బావ శీలం లక్ష్మీ-సత్యనారాయణ, బంధుమిత్రులతో కలిసి హాజరై అశ్వినికి నూతన వస్త్రాలు,పండ్లు ఫలాలు అందజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట సన్నిహితులు తోట రామారావు, తోట వీరభద్రం,రాపర్తి రాజా తదితరులు ఉన్నారు.

## కల్యాణోత్సవానికి రండి.. ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు రవిచంద్రను ఖమ్మం బైపాస్ రోడ్డు రాపర్తి నగర్ లో కొలువైన శ్రీమత్ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు నందుల శ్రీనివాసశర్మ కలిశారు. ఎంపీ రవిచంద్రను శ్రీనివాసశర్మ-వరలక్ష్మీ దంపతులు సోమవారం ఉదయం కలిసి శ్రీరామ నవమి సందర్భంగా ఏప్రిల్ 6వతేదీన ఆలయం జరిగే కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసశర్మ ఎంపీ వద్దిరాజుకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పర్యటించారు. అందులో భాగంగా అశ్వారావు పేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామం లో జరిగిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి మోరంపూడి అప్పారావు తో పాటుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం లో గాదే సత్యనారాయణ, రూరల్ మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి వెళ్లి పరామర్శించారు. అలానే వేంసూరు మండలం, ధూళ్ల కొత్తూరు గ్రామానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమం లో స్థానిక మండల నాయకులతో కలసి పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో



బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, అవినేని శేషయ్య, కనకమేడల సత్యనారాయణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మధిర టౌన్ నాయకులు, మొండితోక జైకర్, రంగశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, గొడ్డేటి మాధవరావు,తన్నీరు రవి, బిఆర్ఎస్ నాయకురాలు వగ్గేలా పూజ, ములకలపల్లి మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, చంద్రుగొ%శీ%డ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు(బాబు), అన్నపురెడ్డిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ నరకుళ్ల సత్యనారాయణ, చంద్రుగొండ టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వరరావు, మండల నాయకులు, భూపతి రమేష్, వంకాయల పాటి బాబురావు, పోషం హనుమంతరావు, నల్లమల వెంకట నారాయణ,నరకుళ్ల వాసు, సిహెచ్ రామరాజు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు భారత రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వరరావు, వీరబోయిన అప్పారావు, దమ్మపేట మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మండల నాయకులు చీకటి రామయ్య, బేతిని



నాగేశ్వరావు, మన్నెం అప్పారావు, తాటి బొజ్జి, బాల శ్రీనివాసరావు, దొడ్డా శ్రీరామ్ మూర్తి, అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు కాసాని చంద్రమోహన్, మందపాటి రాజమోహన్ రెడ్డి కోటూరి మోహన్ యూఎస్ ప్రకాష్ రావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూసంపూడి మహేష్, యాగంటి శ్రీనివాసరావు, సత్తుపల్లి మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు, నాయకులు మల్లూరి అంకం రాజు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వరరావు, గాదే సురేష్ , వేంసూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పొగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేష్, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, పుచ్చకాయల శంకర్ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, కూరపాటి చెన్నారావు మేడా వెంకటేశ్వరరావు, మందడపు ఆశోక్ కుమార్, లగడపాటి శ్రీను, కర్నాటి సీతారాములు, చిత్తారు ఇందుమతి, భూక్య జ్యోతి, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, దుగ్గిదేవర యుదిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెబోయిన, ధనియాకుల కుటుంబాలకు - మాజీ నామ పరామర్శ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రఘునాథపాలెం మండలం బూడిదెంపాడు గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు స్వర్గీయ శేషయ్య గారి సతీమణి పల్లె బోయిన పుల్లమ్మ పెద్దకర్మకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లెబోయిన చంద్రం, వాకదాని కోటేశ్వరరావు, వాకదాని పుల్లారావు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పండితాపురం గ్రామానికి చెందిన ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు గారి తండ్రి వీరయ్య ఇటీవల చనిపోయారు. ఈ సందర్భంగా నామ సోమవారం నాడు వారి స్వగృహానికి వెళ్లి వీరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, గొడ్డేటి మాధవరావు, రఘునాథ్ పాలెం మండలం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, వల్లభనేని వెంకట అప్పారావు, కాకనబోయిన నాగేశ్వరరావు, మందా రామకృష్ణ, కొత్తపల్లి వీరభద్రం, తుమ్మలపల్లి వెంకటప్పయ్య, షేక్ పాషా, మంద గురవయ్య, మల్లాది ఉదయ్ కుమార్, మంద సురేష్, కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్, కామేపల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ తీర్థాల చిదంబరం, వడియాల కృష్ణారెడ్డి, మల్లంపాటి శ్రీనివాసరావు, లకావత్ భీమా, యలమద్ది అప్పారావు, చల్లా హరి, దండగల దేవేందర్ తో పాటు నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె బోయిన పుల్లమ్మ దశదినకర్మలో పాల్గొన్న మల్లిబాబుయాదవ్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు, కీర్తిశేషులు, మాజీ ఎంపీపీ పల్లెబోయిన శంకర్, పల్లెబోయిన చంద్రం గారి మాతృమూర్తి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వగ్రామ మైన రఘునాథపాలెం మండలం బూడిద%శీ%పాడు గ్రామంలో మరణించడంతో మంగళవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మాతృమూర్తి చనిపోవడంతో వారి కుమారుడైన పల్లెబోయిన చంద్రం ను ఓదార్చి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రం గారి మాతృమూర్తి చనిపోవడం చాలా తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు నాగేశ్వరరావు చేతుల నాగేశ్వరరావు,కాకనబోయిన మధు, వాకధాని పుల్లారావు పల్లె బోయిన రవి అల్లిక అంజయ్య, పల్లెబోయిన పుల్లారావు,వాకదాని కోటేశ్వరరావు మొరిమేకల కోటయ్య, బండారు ప్రభాకర్, దేవరాజ్ శీలం పుల్లయ్య భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు, చిర్ర శంకర్ కాకనబోయిన బోయిన సంగయ్య, పల్లెబోయిన చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## చెర్వు బజార్ మదర్సాలో ఘనంగా ఈదుల్ ఫిత్ర్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ముస్లింలు అత్యంత ప్రాముఖ్యతతో జరుపుకునే రంజాన్ (ఈదుల్ ఫిత్ర్) వేడుకలు నగరంలోని చెర్వు బజార్ లో గల మదర్సా ఇమ్దాదుల్ ఉలూమ్ లో ఘనంగా జరిగాయి. మదర్సాలోని మైదానంలో ఉదయాన్నే ఈద్ నమాజ్ నిర్వహించారు. ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్ ఖాస్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈద్ నమాజ్ కు నగర ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తొలుత ఆయన రంజాన్ విశిష్టత గురించి వివరించారు. నెల రోజుల పాటు ముస్లింలు ఎలాగైతే ఆధ్యాత్మిక వాతావరణంలో జీవించారో.. అదే రీతిలో మిగతా రోజులు కూడా జీవనం సాగించాలని సూచించారు. అనంతరం ఆయన ఈద్ నమాజ్ ఆచరించి, ప్రత్యేక దువా చేశారు. నమాజ్ అనంతరం అక్కడికి హాజరైన ముస్లింలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. మదర్సా ప్రాంగణంలో జరిగిన నమాజ్ కు చిన్నారులు కూడా తమ పెద్దలతో కలిసి రావడంతో పండగ సందడి కనిపించింది.

## ఏప్రిల్ 2 నుండి 6 వరకు మధురైలో సిపిఐ (ఎం) 24వ అఖిల భారత మహాసభలు

- ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు ప్రతినిధులు హాజరు
- ఏప్రిల్ 6న జరిగే బహిరంగ సభ, రెడ్‌షర్ట్ వాలంటీర్స్ కవాతుకు జిల్లా నుండి హాజరు...నున్నా



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అఖిల భారత 24వ మహాసభలు ఏప్రిల్ 2 నుండి 6 వరకు తమిళనాడు రాష్ట్రం లోని మధురైలో జరగనున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అఖిల భారత మహాసభలకు జిల్లా నుండి ముగ్గురు ప్రతినిధులతో పాటు రాష్ట్ర కేంద్ర బాధ్యతల్లో వున్న పి.సుదర్శన్‌రావుతో పాటు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి హాజరవుతున్నారని తెలియజేశారు. అదే విధంగా ఏప్రిల్ 6న జరిగే బహిరంగ సభ, పాతిక వేల మందితో జరిగే రెడ్‌షర్ట్ వాలంటీర్స్ కవాతుకు ఖమ్మం జిల్లా నుండి కార్యకర్తలు హాజరవుతున్నారని తెలిపారు. ఇప్పటికే మహాసభ ప్రారంభోత్సవానికి, బహిరంగ సభకు హాజరు కావటానికి అనేకమంది కార్యకర్తలు ట్రైన్ల ద్వారా బయలుదేరి వెళుతున్నట్లు నున్నా తెలియజేశారు.

# ఇల్లందులో ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గా వద్ద ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు
- శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్





**ఇల్లందు, కెరటం న్యూస్ ప్రతినిధి**

రంజాన్ పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ గారు ఇల్లందు పట్టణ పార్టీ శ్రేణులతో కలిసి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొనే సామూహిక ప్రార్థన స్థలం ఈద్గా వద్దకి వెళ్లి ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి వారికి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ....లౌకిక తత్వాన్ని కాపాడుతూ, శాంతియుతంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షల నిర్వహించి పండుగ నిర్వహించు కుంటున్న ఇల్లందు నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కుల మతాలకతీతంగా పేద ధనిక బేధం లేకుండా పార్టీలకతీతంగా ఈ యొక్క పర్వదినాన్ని జరుపుకోవడం అనేది సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గారు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ భారత రాష్ట్ర సమితి యందు పట్టణ శ్రేణులతో కలిసి భారత రాష్ట్ర సమితి కుటుంబంలో భాగమైన మహమ్మద్ జబ్బార్, అబ్దుల్ నబీ, ఎస్.కె చాంద్ పాషా, ఇమ్రాన్, మొహమ్మద్ రబ్ ముస్లిం సోదరుల స్వగృహాలకు వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి పాయసాన్ని సేవించి వారికి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేళ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తమ స్వగృహాలకు వచ్చి శుభాకాంక్షలు తెలియజేయ డం పట్ల పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 11 వార్డ్ మాజీ కౌన్సిలర్ జె కె శీను, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఇల్లందు పట్టణం మహిళా అధ్యక్షురాలు శ్రీమతి నెమలి ధనలక్ష్మి, ఇల్లందు పట్టణ కమిటీ గిన్నారపు రాజేష్, యువజన నాయకులు మరియు సోషల్ మీడియా విభాగం సాత్తలహరికృష్ణ, రాచపల్లి శీను, నారపక వసంతరావు, ఎస్కే సర్దార్ పాషా, సుందరగిరి శీను, సనా రాజేష్, బజార్ సత్యనారాయణ, లలిత్ కుమార్ పాసి, ములుగుంద్రు ఉపేందర్, నెమలి నిఖిల్, మునిగంటి శివ, గడ్డి శీను, దుంపటి కృష్ణయ్య, కొంద్రు శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఖమ్మం నగర క్రైస్తవులు ఫెలోషిప్‌ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

- పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణానికి శాంతి చేకూరాలని క్యాండిల తో నిరసన






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి ఖమ్మం నగర క్రైస్తవులు ఫెలోషిప్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం కై శాంతియుత ర్యాలీ యస్ ఆర్ అండ్ బి జి యన్ ఆర్ డిగ్రీ కాలేజి గ్రౌండ్ లో క్రోవొత్తుల తో ఘననివాళులతో ముగిసింది. ఈ ర్యాలీలో పాల్గొన్న దేవుని సేవకులు జకర్యా హన్మంతరావు, చల్లగుండ్ల రమేష్ బాబు, ఆనంద్, విజయ్ కుమార్, యం యస్ డేవిడ్, మాచర్ల శేఖర్ బాబు, తిమోతి, వేముల సత్యం, నెలాల బాలస్వామి, కృష్ణమోహన్, సంజీవరావు, ఫీటర్, ఫీటర్ విజయ్, యం యస్ చిన్ని డేవిడ్, పి రవికిరణ్, సురేష్, యం రాజు, వేణు మోజెస్ లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం పలు అనుమానాలకు తావిస్తోంది కావున రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హొమ్ మంత్రి, డిజిపి పోలీస్ యంత్రాంగం తగు విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించి ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ శాంతియుత ర్యాలీలో సుమారు రెండు వేల మంది సేవకులు, క్రైస్తవులు, జ్యోతి, సుశీల, సేవకులు సైమన్, రాము, అభిషేక్, అశోక్, యోహాను, కిషోర్, పౌలు, మోషే, సామెల్, నెహేమ్యా, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బోర్ మోటార్ ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం సారథి నగర్ నందు గల ప్రసిద్ధ దేవాలయం రామాలయం నకు వచ్చు భక్తుల సౌకర్యార్థం కమిటీ వారి కోరిక మేరకు 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , నగర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు అల్లే సాయికిరణ్ దేవాలయంలో బోర్ మరియు మోటారు వాటికి సంబంధించిన అన్ని పరికరాలు అమర్చుటకు తన సొంత నిధులను వెచ్చించి ఈ యొక్కశుభ కార్యాన్ని సోమ వారం యువ నాయకులు తమ్మల యుగంధర్ గారి చేత కొబ్బరికాయ కొట్టించి ప్రారంభోత్సవం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ విధమైన సేవా కార్యక్రమాలు చేస్తున్న సాయికిరణ్ ను అభినందించారు. 48 వ డివిజన్ లో ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నా అంటూ అందరికీ ఆపన్న హస్తం అందిస్తున్న సాయి కిరణ్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులంతా పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పల్లా కిరణ్ తల్లి ప్రథమ వర్ధంతి సంవత్సరికం సందర్భంగా నగరంలోని అన్ని వర్గాల నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఖమ్మం ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ తల్లి సంవత్సరికం / ప్రథమ వర్ధంతిలి సందర్భంగా వారి తల్లి జ్ఞాపకార్థం కుల మతాల కు అతీతంగా అన్ని వర్గాల సుమారు 300 మంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా నిజమైన ప్రజా నాయకులు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి, కీర్తిశేషులు పల్లా జాన్ రాములు గారి అడుగుజాడల్లో నడుస్తూ పల్లా కిరణ్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను నెమరు వేసుకొని మహిళలు పల్లా కిరణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్ సీ యూ విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తున్నాం.!!

- పీ.డీ.ఎస్.యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్.....



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి ఏడో గ్యారెంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది. దీనిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విలువైన భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా తీసుకుంటుంది. ఇది ముమ్మాటికి అప్ప ప్రజాస్వామికమైన చర్య. విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం విద్యార్థులకు సరైన వసతులు, పరిశోధన కేంద్రాల కోసం వినియోగించుకోవాల్సిన 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతూ యూనివర్సిటీ భూములను బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం పూనుకుంది. దీన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఖమ్మం జిల్లా కమిటీ. త్రీవంగా ఖండిస్తుంది ఈ చర్య వల్ల భవిష్యత్ లో క్యాంపస్ లో చదివే విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందనీ గత కొంతకాలంగా విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీని ప్రభుత్వం నియంత్రత్వ ధోరణితో పోలీసుల సహకారంతో యూనివర్సిటీలోకి అక్రమంగా చొరబడి జెసిబి లను తీసుకొచ్చి క్యాంపస్ కి సంబంధం లేని పనులు ప్రారంభిస్తున్న సందర్భంగా యూనివర్సిటీ భూముల వేలంకు వ్యతిరేకంగా ఆదివారం విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వారి క్యాంపస్ భూముల సంరక్షణకై శాంతియుతంగా జెసిబి లను అడ్డుకుంటూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి విద్యార్థులపై లాఠీచార్జిని ప్రయోగించారు ,హాస్టల్ గదిల్లోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థినీ,విద్యార్థులతో దుర్భాషలాడుతూ అత్యంత పాషవికంగా నెట్టుకుంటూ భయానక వాతావరణన్ని సృష్టించి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన విద్యార్థులందరినీ తక్షణమే విడుదల చేయాలని పీ.డీ.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. తక్షణమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పేలా మరియు యూనివర్సిటీలో మొహరించిన పోలీసు బలగాలను వెనక్కి పంపాలని,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూములను వెంటనే హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి విద్యార్థులకు ఇవ్వాలని, లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కేసు నమోదు చేయాలి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేని పక్షాన భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము.

## కూరాకుల నాగభూషణం దంపతులను పరామర్శించిన మాజీ ఎంపీ నామ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆయన సతీమణి యాదమ్మ ప్రయాణిస్తున్న కారు ఖమ్మం నూతన కలెక్టరేట్ వద్ద రోడ్డు పై ఒక్కసారిగా గేదె అడ్డుగా రావడం తో కారు అదుపుతప్పి జరిగిన ప్రమాదం లో నాగభూషణం దంపతులు ఇద్దరికి స్వల్పంగా గాయాలు కాగా సోమవారం నాడు జిల్లా పర్యటన లో ఉన్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేరుగా ఖమ్మం కార్పొరేషన్, మధురానగర్ కాలనీలోని నాగభూషణం నివాసానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించి, త్వరగా కోలుకోవాలిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూరకుల కుమారులు వెంకట్, వలరాజు లతో పాటు తాళ్లూరి జీవన్ కుమార్, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, గొల్లపూడి హరికృష్ణ, మొర్రిమెకల కోటయ్య, చిత్తారు ఇందుమతి, భూక్య అశోక్, బానోత్ బాలాజీ, షేక్ మీరా, యువజన నాయకులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలకు అండగా పల్లా కిరణ్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పల్లా కిరణ్ తల్లి ప్రథమ వర్ధంతి సంవత్సరికం సందర్భంగా నగరంలోని నిరుపేద బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఖమ్మం ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ తల్లి సంవత్సరికం ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి తల్లి జ్ఞాపకార్థం సుమారు 150 మంది బాలబాలికలకు పల్లా కిరణ్ కుటుంబ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు పల్లా కిరణ్ ఏర్పాటుచేసిన విందులో రకరకాల వంటకాలు ఆస్వాదించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# హెచ్.సి.యు. విద్యార్థి అక్రమ అరెస్ట్, రిమాండ్

- **రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు ఎస్ఎఫ్ఐ పిలుపు**




**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర శాసనసభలో సి.ఎం.తప్పుడు ప్రచారం చేశారు. కార్పోరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్ ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఏక్కడ ఉన్నాడో చెప్పకుండా, ఫోన్ లాక్కోని అర్ధరాత్రి హించించి రిమాండ్ చేశారు. ఇంత దుర్మార్గపు చర్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంది. కనీసం నిరసనను కూడా తట్టుకోలేని ప్రభుత్వం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం అత్యంత దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. తక్షణమే రిమాండ్ చేసిన వారిపై కేసులు ఎత్తివేయాలని, అక్రమంగా పోలీసు బలగాలను దింపి యూనివర్శిటీలలోవిద్యార్థుల కు భయభ్రాంతులకు గురిచేస్తోంది. తక్షణమే పోలీసు బలగాలను వెనక్కి పిలవాలని డిమాండ్ చేస్తోంది. తక్షణమే అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు పిలుపునిస్తున్నాము.

# పేదలకు కేంద్రం భరోసా

- **రేషన్ బియ్యానికి రూ.10 మాత్రమే రాష్ట్ర ఖర్చు**
- **భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు పేదలకు కేంద్రం భరోసా**
- **రేషన్ బియ్యానికి రూ.10 మాత్రమే రాష్ట్ర ఖర్చు**
- **భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్రంలో పేదలకు రేషన్ షాపుల ద్వారా అందించే సన్న బియ్యం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సరఫరా అవుతోందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. బియ్యం సేకరణ నుండి రవాణా వరకు అన్ని ఖర్చులను కేంద్రం భరిస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు చేయడం గర్హనీయమని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం బియ్యం పంపిణీలో చేసే వ్యయం కేవలం రూ.10 మాత్రమేనని, మిగతా రూ.40 మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించుతోందని ఆయన వివరించారు. రైతుల వద్దనుంచి బియ్యం కొనుగోలు, సంచుల తయారీ, కూలీల వేతనం, రవాణా తదితర వ్యయాలన్నింటిని కేంద్రం నేరుగా భరిస్తుందని స్పష్టం చేశారు. అంతేగాక, ఈ సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకు వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వమే భరణ చేస్తుందని ఆయన తెలిపారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశాలను గోప్యంగా ఉంచి, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం భారం మోయాలని ప్రజలకు తెలియజేయడం అసత్య ప్రచారం అని ఆరోపించారు. నిజాలు వెలుగులోకి వస్తే ప్రజలు తమ మద్దతును ఎవరికి ఇవ్వాలో అర్థం చేసుకుంటారని కోటేశ్వరరావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఇదే విధంగా కేంద్రం సహకారం అందిస్తుందని, తెలంగాణ ప్రజలు కూడా నిజాలను గ్రహించి కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# మామిడిపండ్ల మేళాను ప్రారంభించిన మేయర్ నీరజ







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సోమవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 44వ డివిజన్ పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళాను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. గత 13 సంవత్సరాల అనుభవంతో ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ కార్బైడ్ రహిత మామిడిపండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందిస్తున్నారు. ఈ సీజన్ కు మామిడిపండ్ల కొరత చాలా ఎక్కువగా ఉందని పంట సరిగా దిగుమతి రాలేదని అన్ని రకాల మామిడి పండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందుబాటులోకి సకాలంలో అందిస్తానని ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలెపు వెంకటరమణ హార్టికల్చర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.




లక్ష్యాన్ని చేరుకోగలనన్న తపన.. తప్పకుండా సాధించగలనన్న నమ్మకం... అందుకోసం ఎంతకైనా తెగించే ఆత్మస్థైర్యం..తన లక్ష్య సాధనలో ఎదురైన ఆటంకాలు, అవరోధా లను అవకాశాలుగా మలుచు కున్న నేర్పరితనం.. కార్యదీక్ష.. సొంత లాభం కొంత మానుకుని సమాజ సేవకు పాటుపడాలన్న నిస్వార్థ గుణం.. ఇవే ఆయనను ఒక సామాన్య రైతు కుటుంబం నుండి అత్యున్నత కీర్తి శిఖరాలకు చేర్చింది.. విలువలే పెట్టుబడిగా, క్రమశిక్షణే ఒక వ్యూహంలా..పట్టుదల, నిబద్ధత పనితీరుగా, అనుభవమే పాఠశాలగా ఎంచుకున్న లక్ష్యాలను సాధించడం ఆయనలోని దార్శనికతకు నిలువుటద్దం. ఇన్ని కలగలిచిన ఉత్తమ అధికారిని రూపుదిద్దిన అమ్మానాన్న జీవితం నిజంగా ధన్యమనే చెప్పాలి.. 'ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే' అన్నట్టుగా తల్లిదండ్రుల మాటే వేదంలా తను సాధించిన ప్రతీ విజయంలోనూ వారిని గుర్తు చేసుకుంటూ ముందడుగు వేస్తారు.. ఆయనే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని యావత్ ఉద్యోగుల ఆత్మబంధువుగా ఘనత వహించిన ఉద్యోగ జేఏసీ చైర్మన్ ఉస్తేల లచ్చిరెడ్డి. అమ్మానాన్న చెక్కిన శిల్పంలా తన తోటి ఉద్యోగుల గుండె చప్పుడులా ఎలా మారారో తెలుసుకోవాలంటే ఒక సారి ఈ కథనం చదవాల్సిందే...

వనం నాగయ్య, కెరటం న్యూస్

# అమ్మానాన్న చెక్కిన శిల్పం

# లచ్చిరెడ్డి



సాధారణ రైతు కుటుంబం నుండి రాష్ట్ర ఉద్యోగుల పెద్దన్నగా ప్రస్థానం

## బక్కమంతులగూడెం నుండి బాహుబలిలా రూపుదిద్దిన అమ్మానాన్న

- తల్లిదండ్రుల స్ఫూర్తితో ఆటంకాలు, అవరోధాలను అవకాశాలుగా మార్చుకున్న లచ్చిరెడ్డి
- వెన్నుపోట్లను భరించి ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు పంచుతున్న లచ్చన్న
- తోటి ఉద్యోగుల హక్కుల కోసం బతకడమే నిజమైన జీవితం అని చాటిన దార్శనికుడు
- అవమానాల్లోంచి అభినందనలు అందుకుంటున్న ఉద్యోగుల ఆత్మబంధువు
- పత్రిక ఎడిటర్ గానూ రాణించిన లచ్చిరెడ్డి



**బక్కమంతులగూడెం పల్లె నుండి బాహుబలిగా ఎదిగి...**

'కృషి ఉంటే మనుషులు రుషులౌతారు..మహా పురుషులౌతారు.. తరతరాలకు తరగని వెలుగౌతారు.. ఇలవేలుపులౌతారు..' అని సినీ దిగ్గజ కవి వేటూరి కలం నుండి జాలువారిన బంగారు పదాలను నిజం చేస్తూ మారుమూల పల్లె బక్కమంతులగూడెం నుండి బహుబలిలా రూపుదిద్దుకన్న వైనం ఎదుటి వారికి ఆదర్శమనే చెప్పాలి. ప్రస్తుతం లక్షల మంది ఉద్యోగుల పెద్దన్నగా పేరు తెచ్చుకున్న తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అమ్మానాన్న పామరులైనా తమ బిడ్డలను ఉన్నత స్థాయి ఉద్యోగులుగా తీర్చిదిద్దిన వైనం అసామాన్యమనే చెప్పాలి. ఇక జేఏసీ పెద్దన్న లచ్చిరెడ్డి అమ్మానాన్న గురించి తెలుసుకోవాలంటే... లచ్చిరెడ్డి తల్లిదండ్రులు ఉస్తేల అంతిరెడ్డి, లక్ష్మమ్మ స్వగ్రామం మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం. వారికి చదువు లేకున్నా. బిడ్డ లను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్న పట్టుదలతో ఉన్న కొద్ది పాటి భూమిలోనే వ్యవసాయం చేస్తూ జీవనం సాగించాడు. ప్రతికూల పరిస్థితులలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తన ముగ్గురు కొడుకులకు ఉన్నత చదువులు చెప్పించి వారిని ప్రయో జకులుగా తీర్చిదిద్దారు. హైదరాబాదు ఓయూలో పీజీలు, అనంతర విద్యలు పూర్తి చేయించే క్రమంలో తనకున్న 2 ఎకరాల భూమిని అమ్ముకోవాల్సి వచ్చినా వెనుకాడలేదు. మాలా మీరు కష్టపడకూడదని పిల్లలకు చెబుతూ ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించారు. ప్రస్తుతం పెద్ద కొడుకు సోమిరెడ్డి ఎక్సైజ్ సహాయ కమిషనర్‌గా, రెండో కొడుకు లచ్చిరెడ్డి డిప్యూటీ కలెక్టర్‌గా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్‌గా పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.

**అమ్మానాన్న మాటే వేదంలా పెరిగిన లచ్చిరెడ్డి..**

'మనుషుల్లో యోగ్యత, పూలల్లో సువాసన ఎంత దాచినా దాగవు..' అని పండిట్ జవహర్‌లాల్ చెప్పినట్టుగా ఎంత ఎదిగినా అంతగా ఒదిగి ఉండే నైజం వి.లచ్చిరెడ్డి సొంతం. అందుకే అమ్మానాన్న మాటంటే ఆయనకు వేదం. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సారథిగా, ఉద్యోగంలో అయినా.. ఉద్యోగ సంఘాల నాయకుడిగానైనా ఆయనది ప్రత్యేక శైలి. ప్రభుత్వ ఉద్యోగులను సంఘటితం చేయడంలో నిత్యం ముందుంటారు. ఉద్యోగుల పక్షాన గొంతుకై నిలుస్తారు. వారి సంక్షేమానికి తనవంతు కృషి చేస్తారు. తన కుమారులను ఉన్నత స్థానాల్లో చూడాలన్న తండ్రి కలను సాకారం చేయడానికి ఉస్మానియా యూనివర్సిటీలో అడుగుపెట్టారు. ఉన్నత విద్యను పూర్తి చేసిన తర్వాత గ్రూప్-2 ద్వారా రెవెన్యూ శాఖలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. డిప్యూటీ తహాశీల్దార్‌గా, తహాశీల్దార్‌గా, డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగజీవితంలో అందరి మన్ననలు పొందుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మీసేవ వ్యవస్థను ప్రారంభించినప్పుడు పైలట్ ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించి ప్రభుత్వ ప్రశంసలు అందుకున్నారు. కీసర ఆర్డీవోగా పని చేస్తూ భూసమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సదస్సులు స్వయంగా ఏర్పాటు చేసి దిక్సూచిగా నిలిచారు. రైతులను భూసమస్యల ఊబి నుంచి బయటకు తెచ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నప్పుడు లచ్చిరెడ్డి తహాశీల్దార్‌గా ఉన్నారు. సకల జనులు ఉద్యోగంలో భాగమవుతున్న వేళ తహాశీల్దార్లు కూడా కీలకపాత్ర పోషించాలని భావించారు. తహాశీల్దార్లకు ఒక సంఘం ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ తహాశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ)ను స్థాపించారు. మొదటిసారి తహాశీల్దార్ల సమస్యను సైతం ప్రభుత్వానికి వినిపించే ఒక వేదికను తయారుచేశారు. టీజీటీఏ ద్వారా తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ తర్వాత డిప్యూటీ కలెక్టర్ల కోసం డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్‌ను స్థాపించి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

ఓ రోజు కాచిగూడ లోని ఓ హెూటల్ సకల జనులసమ్మె లో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర అనివార్యం అనే అంశంపై సమావేశం నిర్వహించారు. రెవెన్యూ అధికారులు అందించే పౌర సేవలు ఆగితేనే ప్రభుత్వం దిగి వస్తుందని తన సహచర ఉద్యోగులను, తెలంగాణ ఉద్యమ సహోచరులను చైతన్యం చేశారు. కానీ అప్పటికే ప్రభుత్వం ఎస్మా ప్రయోగం, సస్పెన్షన్, ఏసీబీ రైడ్స్, పనిష్మెంట్ ట్రాన్స్ఫర్స్ వంటి బెదిరింపులకు దిగుతుం డటంతో పాటు సీమాంధ్ర పత్రికలలో ప్రకటనలు రాపించేవారు. వీటిని చూసి చాలా మంది తహాశీల్దార్స్ డెఫెన్స్ లో పడ్డారు. కానీ ఏది అయితే గదే అయితది. సమ్మెలో పాల్గొందాము. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ఏమి చేస్తుందో చూద్దాము. మనం వెనక్కి తగ్గితే మనతో పాటు మన భావితరాలకు ద్రోహం చేసిన వాళ్ళం అవుతామని లచ్చిరెడ్డి ఖరాఖండిగా చెప్పారు. అప్పటికే లచ్చిరెడ్డి సర్ కి రెవెన్యూ శాఖ ఉన్నతాధికారుల నుండి తీవ్రమైన ఒత్తిడి, బెదిరింపులు. కానీ లచ్చిరెడ్డి వెనక్కి తగ్గలేదు. మా నల్లగొండ మట్టిపై పుట్టినందుకు వచ్చిన తెగువ కావొచ్చు.. మీరు ఏమైనా చేసుకోండి సర్.. మా సర్వీస్ రిమూవ్ చేసుకోండి. మా రాష్ట్రం వచ్చాక మళ్ళీ సర్వీస్ లోకి వేస్తాము, లేదంటే కోర్టుకు పోతామని తెగించి చెప్పి కదనరంగంలోకి రెవెన్యూ కుటుంబ సభ్యులతో కలిసి దూకాడు. ఆ ఒక్క సందర్భంలో నే కాదు అనేక సందర్భాల్లో ఇలాంటి పరిస్థితిని లచ్చిరెడ్డి స్వయంగా ఎదుర్కొన్నాడు.

తదనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్దించింది. ఉద్యమ సమయంలో లచ్చిరెడ్డి తెగువను గుర్తించిన కేసీఆర్ ప్రభుత్వం ఆర్డీవోగా పదోన్నతి కల్పించారు. కీలకమైన కీసర రెవెన్యూ డివిజన్ అధికారిగా నియామకం చేశారు. అప్పట్లో రెవెన్యూ శాఖలో లచ్చిరెడ్డి ఎంత చెబితే అంతే. కానీ ధరణి పేరుతో కేసీఆర్ కొత్త చట్టం తెస్తున్నారు, అందులో వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తున్నారు అని లచ్చిరెడ్డికి తెలియగానే తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెవెన్యూ ఉద్యోగుల పెన్ డౌన్ కు పిలుపునిచ్చారు. అలాగే ధరణిని స్వాగతిస్తూనే గ్రామ సభలు నిర్వహించి, ఆన్లైన్ రికార్డు తో పాటు మాన్యువల్ రికార్డు రాసుకోవాలని, ధరణిలోని లోపాలను సవరిస్తేనే ధరణి అద్భుతమని, లేదంటే ధరణి విఫల ప్రయోగం అవుతుందని నాటి అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు చెప్పాడు. కానీ నాటి ప్రభుత్వం నుండి సానుకూలత రాలేదు. ప్రభుత్వం లో అందరూ నాతో మంచిగానే ఉంటారు కదా, నాకెందుకు వచ్చిన గొడవ అని నాడు లచ్చిరెడ్డి అనుకోలేదు. కాబట్టి ప్రభుత్వానికి ఇష్టం లేకపోయినా తన రెవెన్యూ డివిజన్ (కీసర) పరిధిలో ని రైతుల ధరణి కష్టాలను తీర్చాలనే ఆకాంక్షతో "సమస్య మీది – పరిష్కారం మాది" అంటూ ధరణిలో జరిగిన పొరపట్లను సవరించేందుకు వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. చాలా మంది రైతులు పత్రాలతో వచ్చి.. పట్టాలతో వెళ్లారు. భూసమస్యతో వచ్చి పరిష్కారంతో వెళ్లారు.

అనంతరం కీసర రెవెన్యూ డివిజన్ ను ధరణి సమస్యలు లేని (సాదారణ రైతులకు) రెవెన్యూ డివిజన్ గా ప్రకటించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వానికి లచ్చిరెడ్డి పై కోపం వచ్చినట్లుంది. వెంటనే బదిలీ వేటు వేసింది. అలాగే నేటి వరకు సరైన కారణం తెలియదు కానీ, సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ (లచ్చిరెడ్డి సొంత తమ్ముడు వి.రామకృష్ణరెడ్డి.) తన సర్వీస్ రివాల్వర్ తో తానే కాల్చుకొని చనిపోయారు. సంవత్సరాలు గడిచినా తన తమ్ముడి భార్య కు కారుణ్య నియామకం కింద నాటి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వలేదు. (ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది). అయితే పోరాడి సాధించుకున్న మన సొంత రాష్ట్రంలో ఓ వైపు తన సర్వీసు పరమైన సంఘర్షణ, మరో వైపు తమ్ముడి మరణం. మరికొద్ది రోజులకే అమ్మ మరణంతో తీవ్రమైన ఒత్తిడికి గురైన లచ్చిరెడ్డి స్వల్ప మానసిక సంఘర్షణకు గురయ్యాడు. కొద్ది రోజుల తర్వాత ఒత్తిడిని జయించి సాధారణ స్థితికి వచ్చాడు. కానీ తన డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగానికి వాలేంటరీ రిటైర్మెంట్ ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న వీఆర్వో, వీఆర్ఏలకు బహిరంగంగా మద్దతు ప్రకటించారు. స్వయంగా ఆందోళనలలో పాల్గొని వీఆర్ఓ, వీఆర్ఏలకు అండగా నిలిచాడు. గ్రామస్థాయిలో రెవెన్యూ సేవల ప్రాధాన్యతను విడమర్చి చెప్పాడు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి కానీ మొత్తం వ్యవస్థను రద్దు చేస్తారా అంటూ నిలదీశాడు. అయినా సరే లచ్చిరెడ్డి పై కేసీఆర్ ప్రభుత్వానికి ఉన్నది ప్రేమనో, ద్వేషమో తెలియదు కానీ తన వాలేంటరీ రిటైర్మెంట్ కు ఆమోదం తెలుపలేదు. కానీ ఎన్నికలకు రెండు నెలల ముందు లచ్చిరెడ్డి పెట్టుకున్న వాలేంటరీ రిటైర్మెంట్ దరఖాస్తును తిరస్కరించి తిరిగి ఉద్యోగంలో చేరాలని ఆర్డర్ జారీ చేశారు.

తదనంతరం జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వెంటనే లచ్చిరెడ్డి కొత్త ప్రభుత్వానికి రిపోర్ట్ చేసి రెవెన్యూ సర్వీస్‌లో చేరడం చకచక జరిగి పోయాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత కీలకమైన ధరణి ప్రాజెక్టు పీడీగా నియమించింది. క్షేత్రస్థాయి రెవెన్యూ సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న లచ్చిరెడ్డి ధరణీలో అనేక సవరణలకు శ్రీకారం చుట్టడంతో పాటు ధరణి పోర్టల్ లో కేంద్రీకృతమైన అధికారాల వికేంద్రీకరణకు నాంది పలికారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రముఖ భూ చట్టాల నిపుణులైన భూమి సునీల్ సారథ్యంలో కొత్తగా తీసుకు వచ్చిన "భూ భారతి" చట్టం రూపకల్పనలోను భాగస్వామ్యమై అత్యంత క్రియాశీలకంగా వ్యవహారించారు. మెజార్టీ ప్రభుత్వ ఉద్యోగులు లచ్చిరెడ్డిని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ గా ఎన్నుకున్నారు. అయితే లచ్చిరెడ్డి కి పేరు రావడం జీర్ణించుకోలేని కొందరు మళ్లీ కుట్రలకు తెరలేపారు. కానీ వాస్తవాలను తెలుసు కున్న ప్రభుత్వం వెంటనే లచ్చిరెడ్డికి అదే కార్యాలయంలో పోస్టింగ్ ఇచ్చి గౌరవించింది. నాడు ఇదే పని కేసీఆర్ చేసి ఉంటే ధరణి కారణంగా కేసీఆర్ ప్రభుత్వానికి ఇంత చెడ్డ పేరు వచ్చేది కాదు అనేది మాత్రం నర్మగర్భం.





## మాతృ మూర్తిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో....

తన మాతృసంస్థ రెవెన్యూలోని అనేక మంది ఉద్యోగుల హక్కుల కోసం ప్రభుత్వ పెద్దలను ఎదురించి అనేక కష్టాలను, ఇబ్బందులను లచ్చిరెడ్డి ఎదుర్కొన్నారు. ఈ క్రమంలోనే అల్లారు ముద్దుగా గావురంగా పెంచుకున్న కుమారుడిపై నాటి పాలకులు పెడుతున్న ఇబ్బందులను సహించలేక, మనో వేధనతో లోలోన రగిలిపోయిన లచ్చిరెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ తన కుమారుడు పదవికి దూరం అయిన రోజు రాత్రే గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. అమ్మను కోల్పోయి పుట్టెడు దు:ఖంలోనూ లచ్చన్న ఆత్మస్థైర్యం కోల్పోలేదు. దు:ఖాన్ని దిగమింగి తన మదిలోని అసల్కైన లక్ష్యం వైపు ఆలోచన చేసి ఎట్టకేలకు విజయం సాధించారు. ఇలా ప్రతి సందర్భంలోనూ అమ్మా, నాన్నల ఆశయం కోసం పరితపిస్తూ లచ్చన్న తన కార్యదీక్షను కొనసాగిస్తూ ఉంటారు. తన కుమారుల ఎదుగుదలను చూడకుండానే తనవుచాలించిన అమ్మను, ఆమె ప్రేమను మదిలో ప్రతి కణం గుర్తుచేసుకుంటూ ఉంటారు.